**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12.09.2018.**

## <u>పరకట్నం వేధింపుల కేసులో భర్త మరియు అత్తకు జైలు శిక్ష మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.633/2012 సెక్షన్ 498-ఎ ఐ.పి.సి.** కేసులో నిందితులైన **విజయవాడ, ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమటకు చెందిన 1) మోపిదేవి శివనాగ దుర్గా ప్రసాద్(32), 2) మోపిదేవి మణి(55)లకు** ది.12.09.2018న మహిళా సెసన్స్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల కఠినకారగార జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విదిస్తూ కోర్టు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది విజయవాడ, తాడిగడప, శ్రీనివాస నగర్‌కు చెందిన మోపిదేవి అనూషకు ది.06.04.2012లో మోపిదేవి శివనాగ దుర్గా ప్రసాద్‌తో పెద్దల సమక్షంలో తిరుపతిలో వివాహం జరిగింది. వివాహ సమయంలో పసుప కుంకుమ క్రింద రూ.3 లక్షల నగదు నాలుగు కాసుల బంగారం ఇవ్వడం జరిగింది. వివాహము అయిన తరువాత వీరిద్దరు యనమలకుదురులో తన అత్తా మామ ఇంటిలో కాపురం పెట్టడం జరిగింది. పెళ్ళి అయినప్పటి నుండి తాను ఎంత పని చేసినా సరిగా పని చేయడం లేదని, తన కుమారునికి ఇంకొక అమ్మాయితో వివాహం చేస్తే రూ.10 లక్షలు కట్నం వచ్చేదని, పసువు కుంకుమ క్రింద ఇస్తానన్న రెండు సెంట్ల స్థలమును తన కుమారుని పేరున రాయమని లేకపోతే తనతో కాపురం చేయదని భర్త మరియు అత్త ఇద్దరు కలసి మానశికంగా, శారీరంకంగా వేదిస్తున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఎమ్.కిషోర్ బాబు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంజరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన **విజయవాడ, ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమటకు చెందిన 1) మోపిదేవి శివనాగ దుర్గా ప్రసాద్(32), 2) మోపిదేవి మణి(55)**పై కేసు నిరూపించ బడటంతో, మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి యమ్.బబిత గారు, ఈ రోజు అనగా ది.12.09.2018న నిందితులకు ఒక్కొక్కరికి 3 సంవత్సరాల కఠినకారగార జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమాన విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో, 8 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---